: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా. తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వుల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 13 | 26-12-2022 | పుటలు : 4





నూతన సంవత్సర

శుభాకాంక్షలు!!

– నన్నయవాణి

## విద్యాభివృద్ధికి సిఎం జగన్ విశేష కృషి

**21.12.22 (మీడియాసెల్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విశేషమైన కృషి చేస్తున్నారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. బుధవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో సిఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై కేక్ కట్ చేసి సిఎంకు శుభాకాంక్షలను తెలియజేసారు. వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు దివంగతనేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి సంక్షేమ పాలనను అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలోని విద్యాభివృద్ధికి సిఎం విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాలతో పాటు నాడు-నేడు పేరుతో విద్యాసంస్థలను ఆధునీకరించడం, నూతన ఆవిష్కరణలు తీసుకురావడం జగన్ ప్రత్యేకత అని గుర్తుచేసారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నాణ్యమైన విద్యకు విద్యావేత్తలంతా కృషి చేయాలని సిఎం ఆయా సమావేశాలలో ఘంటాపథంగా చెబుతున్నారని అన్నారు. దీనిలో భాగంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతీ విద్యార్థికి నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ఇంటర్న్ షిప్ లను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. సక్షేమంలోను, పరిపాలనలోను, నూతన ఆవిష్కరణలోను, విద్యాభివృద్ధిలోను సిఎం జగన్మోహనరెడ్డి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, డీన్స్ డా.పి.వెంకటేశ్వరరావు, డా.ఎన్.ఉదయభాస్కర్, సీఈ ఎస్.లింగారెడ్డి, రిటైర్డ్ గవర్నమెంట్ ప్లీడర్ జి.పి.శ్రీనివాసరావు, లీగల్ ఆఫీసర్ నందెపునాగేంద్రరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


సిఎం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వీసీ

## నన్నయలో గౌతమి నేత్రాలయ వైద్యశిబిరం

**22.12.22 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సిఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా గౌతమి నేత్ర వైద్యశిబిరాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, డాక్టర్ వి.కె.రాజు ప్రారంభించారు. గురువారం యూనివర్సిటీ కేంద్ర పరిపాలన భవనం ఎదురుగా సంచార నేత్రాలయ వాహనంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి మరియు కన్వెన్షన్ సెంటర్ లో విద్యార్థులకు నేత్రవైద్య పరీక్షలను నిర్వహించారు. నైత్రవైద్య పరీక్షలను ప్రారంభించిన తరువాత వీసీ జగన్నాథరావుకు గౌతమి నేత్రాలయం చైర్మన్ డాక్టర్.వి.కె.రాజు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఎన్నో ప్రజాహితమైన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరిని సంక్షేమానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా నైత్రవైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు సహకరించిన గౌతమి నేత్రాలయం చైర్మన్ డాక్టర్ వి.కె.రాజును అభినందించారు. "సర్వేంద్రియానం నయనం ప్రధానమని" కంటి విషయమై విద్యార్థులంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అందరికీ ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు కళ్ళజోడులు అందజేస్తారని చెప్పారు. డాక్టర్ వి.కె.రాజు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో దీక్ష, ధైర్యాలతో ముందుకు సాగినవారంతా ఎన్నో విజయాలను సాధించారని అన్నారు. విద్యార్థులంతా దీక్ష, ధైర్యాలతో ఉన్నత విద్యలో రాణించి విజయాలను సాధించాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో సుమారు 450 మందికి నేత్రవైద్య పరీక్షలు నిర్వహించామని 200 మందికి కళ్ళజోళ్లు పంపిణి చేసామన్నారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గంథాలయంలోని నన్నయభారతి పుస్తకాల భాంఢాగారాన్ని చైర్మన్ డాక్టర్ వి.కె.రాజు సందర్శించి పుస్తక సేకరణలపై సంతృప్తిని వ్యక్తం చేసి కోఆర్డినేటర్ డా.తలారి వాసును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డీన్ స్టూడెంట్ ఆఫైర్స్ డా.ఎన్.ఉదయభాస్కర్, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, వి.వి.కుమార్, అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.



నేత్రవైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వీసీ జగన్నాథరావు

### మంచిమాట

జీవితం అంటే ఒక్కసారి
మాత్రమే వ్రాయగలిగిన పుస్తకం
మళ్ళీ మళ్ళీ తిరగ
వ్రాయడానికి ఉండదు
దాని చివరి పేజీ కూడా ఖరారు
చేయబడి ఉంటుంది
అది దాటి పొడిగించి
వ్రాయడానికి ఉండదు.

## సంపాదకీయం




# కొత్త క్యాలెండర్

ప్రతి చిన్న ఎలక్ట్రిక్ బల్బులోనూ ప్రకాశించే కాంతి వెనుక ఎంతో శక్తిమంతమైన విద్యుత్తు ఉందని, ప్రతి చిన్న అల వెనుక అనేకమైన పెద్ద అలలుగా ఉన్న మహా సముద్రముందని మనకు తెలుసు.అలాగే ప్రతి చిన్న పని వెనుక మహత్తరమైన సంకల్పముందని కూడా మనం గ్రహిస్తాం.'సింధువును చేరి బిందువు సింధువగును'అంటారు గాలిబ్ మహాకవి. అప్పటి వరకూ అది కేవలం నీటి బిందువు మాత్రమే దానిని తీసుకుని వెళ్ళి సముద్రంలో కలిపేస్తే అప్పటినుండి అది సముద్రమైపోతుంది. 'ధ్యేయమును బట్టి ప్రతి పని దివ్యమగును' ఇది ఆ కవితా పంక్తుల్లో రెండవ పాదం.గాలిబ్ చెప్పదలుచుకున్న అసలు విషయం ఇదే. మన సంకల్పాన్ని బట్టే మన ప్రతి చిన్న పని మహత్తరమైందిగా పరిణమిస్తుంది. చేయగలమని నిశ్చయించుకున్న పనిని మాత్రమే మనం చేయగలం. చేస్తాం కూడా.

మన మెదటిలోనే నమ్మశక్యంకాని మొత్తాల్లో అనంతమైన శక్తి ఏదో దాక్కొని ఉంది. అది ఎన్నో సమస్యలను పరిష్కరించగలదు. ఎన్నో కఠినమైన పనుల్ని పూర్తి చేయగలదు. సమస్యల నుంచి పారిపోవడం చాలా సులువైన పని. వాటితో కుస్తీ పట్టటంతోనే మనలో బలం పెరుగుతుంది. సమస్యలు లేని జీవితం జీవితమే కాదంటారు చాలామంది పెద్దలు. అది నిజమే. అనుభవ పూర్వకమైన మాట. మానసికంగా ఓడిపోనివాళ్లే నిజమైన విజేతలు కూడా.

కొన్నింటిని పూర్తి చేయాలని అనుకుంటాం. ఆ ఏడాదిలో అవన్నీ పూర్తి కాకపోవచ్చు. మరింత ఉత్సాహంతో కొత్త సంవత్సరంలో అడుగు పెట్టి వాటిని పూర్తి చేసి మరికొన్ని లక్ష్యాలను నిర్ణయించుకుంటాం. నిన్న, నేడు, రేపు... ఈ మూడు కాల స్వరూపానికి సోపానాలు. 'కలయతి ఇతి కాలమ్' అన్నింటినీ తనలో విలీనం చేసుకునేది అని నిర్వచనం. కాల ప్రవాహంలో కొట్టుకొనిపోయినవాళ్ళూ,కాలానికి ఎదురీదినవాళ్ళు, కాలాన్ని సద్వినియోగపరచుకున్న వాళ్ళు ఎందరో మనకు కనిపిస్తారు. మన ప్రమేయం లేకుండానే కాలం గడిచిపోతూ ఉంటుంది. క్షణక్షణ చైతన్యమే ఆశావహ జీవితాన్ని అందిస్తుంది. 'కాలో గచ్ఛతి ధీమతామ్' బుద్ధిమంతులు మంచి విషయాలతో కాలక్షేపం చేస్తుంటే మూరు?లు ఇతరులతో పోట్లాడటంతో, ఇతరులపై బురద చల్లడంతో కాలాన్ని వెళ్లబుచ్చుతారని శ్లోకనీతి, లోకరీతి!




నిన్నటిపై నేడు విజయం సాధించగలిగితే రేపటికి అది కార్య సఫలతను ఇస్తుంది. జరగవనుకున్న పనులను సాధించటానికి కాలంతో సమానంగా ప్రయాణించాలి. విఘ్నాలు కలుగుతున్నకొద్దీ ధీరులై నిలబడే ప్రయత్నమే మనం చేయాలి. ఎన్ని ఆటంకాలు ఎదురైనా రెట్టింపు ఉత్సాహంతో ప్రారంభించిన పనులను 'ప్రజ్ఞా నిధులు' పూర్తి చేస్తారంటారు భర్తృహరి. వారినే 'ధీరులు' అని కూడా సంబోధించారాయన. సజ్జన సాంగత్యమే ధీరత్వాన్ని కలిగిస్తుంది. అటువంటి సంకల్పాలతో, సాంగత్యాలతో ధీరులుగా మనగలగటమే ఒక ఏడాదిలోంచి మరొక యేడాదిలోకి వెళ్ళటం. ఎప్పటిలాగానే అలా మరో కొత్త క్యాలెండర్ లోకి, కొత్త విజయాల వైపునకు వెళ్దాం!!

**2023 నవ్వవత్సర శుభకామనలు!!**

## నన్నయలో ఇంక్యుబేషన్ సెంటర్

# ఏర్పాటుకు ఈసీ ఆమోదం



ఇన్ఫోలోబ్ ఎమ్.డిని అభినందిస్తున్న వీసీ (ఫైల్ ఫోటో)

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రయోజనార్థమై ఇన్ఫోలోబ్ సౌజన్యంతో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఈసీ ఆమోదం లభించిందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ నూతన జాతీయ విద్యావిధానం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఇండస్ట్రీయల్ కొలబిరేషన్ కు అధిక ప్రాధాన్యాన్నిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో ఇన్ఫోలోబ్ సోల్యూషన్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో కలసి పని చేయాడానికి ముందుకు వచ్చిందన్నారు. ఇన్ఫోలోబ్ తో విశ్వవిద్యాలయంలో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటును ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు మిగిలిన విభాగాల విద్యార్థులకు అవకాశాలు కల్పించే ప్రతిపాదనలకు ఈసీ ఆమోదం లభించిందన్నారు. క్లవ్డ్ బేసిడ్ సాఫ్ట్ వేర్స్, లైవ్ ప్రోజెక్టులు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి గోదావరి జిల్లాలకు తలమానికంగా సెంటర్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నైపుణ్యాలను పెంపొందించి 30 శాతం ఉద్యోగాలను విశ్వవిద్యాలయ విద్యార్థులకు కేటాయిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఫోలోబ్ సోల్యూషన్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యేంద్ర పసలపూడి, కళాశాల అసోసియేషన్ నాయకులు మహ్మద్ హబీబ్ బాషాలను వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ఈసీ మెంబర్లు ఆచార్య కె.శ్రీరమేష్, డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, డా.పి.వెంకటేశ్వరరావు లు అభినందించారు.

# సమర్థవంతంగా మూల్యాంకనం చేయాలి

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లోని బిఈడీ, బిపీఈడీ, డిపిఈడీ రెండవ సెమిస్టర్ మూల్యాంకన కేంద్రాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పరిశీలించారు. పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని నిర్వహిస్తున్న అధ్యాపకులకు, నిర్వాహకులకు వీసీ పలు సూచనలందించారు. ఈ సందర్భంగా వీసీ వివరాలను తెలియజేస్తూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ఎడ్యుకేషన్ కళాశాలలకు సంబంధించిన రెండవ సెమిస్టర్ పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారన్నారు. నవంబర్ మొదటి వారంలో విద్యార్థులకు పరీక్షలు జరిగాయని వీటికి సంబంధించి సుమారు 7వేల పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేస్తున్నారని చెప్పారు. భావితరాల ఉపాధ్యాయులను తయారు చేసే ఉపాధ్యాయులు సమర్థవంతంగా పరీక్షపత్రాలను మూల్యాంకనం చేయాలన్నారు. విద్యార్థులకు సకాలంలో ఫలితాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేష్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



మూల్యాంకన ప్రక్రియను పరిశీలిస్తున్న వీసీ జగన్నాథరావు

# కాకినాడ క్యాంపస్ క్రీడా సౌకర్యాలకు ఎంపీ వంగా గీత కృషి

## ఎంపీ గీతకు కృతజ్ఞతలు తెలిపిన నన్నయ వీసీ



ఎంపీ గీతకు కృతజ్ఞతలు తెలిపిన నన్నయ వీసీ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాకినాడ ఎం.ఎస్.ఎన్ కాంపస్ నందు మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రన్నింగ్ ట్రాక్ మరియు ప్రత్యేక ఓపెన్ జిమ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని యువజన వ్యవహారాలు మరియు క్రీడా కార్యకలాపాల మంత్రివర్యులు అనురాగ్ సింగ్ ఠాగూర్ ను ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ కలిసి లేఖను అందజేయడం హర్షణీయమని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఎంపీ వంగా గీతా విశ్వనాథ్‌ను కలిసిన వీసీ జగన్నాథరావు ఆమెను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన 660 మంది విద్యార్థులకు యం.యస్.యన్ క్యాంపస్‌లో ప్రతి సంవత్సరం నాణ్యమైన విద్య , క్రీడా కార్యకలాపాలు, ఇతర సహ పాఠ్యాంశాలను అందిస్తున్నదని అన్నారు. కాకినాడ క్యాంపస్ లోని విద్యార్థులు జాతీయ స్విమ్మింగ్ పోటీలు, కబడ్డీ టోర్నమెంట్లు, జూడో మరియు ఇతర ఆటలలో రాణిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్యాంపస్ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ క్యాంపస్ లో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రన్నింగ్ ట్రాక్ మరియు ప్రత్యేక ఓపెన్ జిమ్ నిర్మాణానికి నిధులు కొరకు ప్రయత్నిస్తున్న వంగా గీతా విశ్వనాథ్ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ డా.ఎం.కమల కుమారి, డా. శ్రీరామ్ పాల్గొన్నారు.

# వీసీని అభినందించిన ఈసీ మెంబర్లు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేసిన ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావును ఈసీ మెంబర్లు ప్రభుత్వ కార్యదర్శి ఉన్నత విద్యా శాఖ జె.శ్యామలరావు, యాప్షీ చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి, ప్రభుత్వ సంయుక్త ఆర్థిక సలహాదారు ఆర్థిక శాఖ డి.సురేంద్ర, రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, ఆచార్య కె. శ్రీరమేష్, డా. బి. జగన్మోహన్ రెడ్డి, ఆచార్య జె. సునీత అభినందించారు. 20వ తేదీన అమరావతి సెక్రటేరియట్ లో జరిగిన ఈసీ సమావేశంలో వీసీ జగన్నాథరావును ఈసీ మెంబర్లు అభినందించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి విసి జగన్నాథరావు ఎంతో కృషి చేశారన్నారు. కోవిడ్ సంక్షోభంలో వెబినార్స్ ద్వారా విజ్ఞానాన్ని వ్యాప్తి చేసారని, తక్కువ కాలంలోనే ఎక్కువ వెబినార్లు నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లను సాధించారన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో కోవిడ్ సమయంలో పక్కా ప్రణాళికను రూపొందించి పరీక్షలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ఐ.ఎస్.ఓ., గుర్తింపు లతోపాటు గ్రీన్ ఆడిటింగ్ గుర్తింపులను సాధించారన్నారు. యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలకు ఎంబీఏ కోర్సులకు ఎంతో అవసరమైన ఎ.ఐ.సి.టి.ఈ., గుర్తింపులను తీసుకువచ్చారన్నారు. పరిశోధనలు ప్రాజెక్టులకు అవకాశాలను కల్పిస్తూ మార్గ నిర్దేశాలు చేశారన్నారు. విశ్వవిద్యాలయానికి తొలిసారిగా నాక్ గుర్తింపును తీసుకువచ్చారని, మొదటి సైకిల్ లోనే బి ప్లస్ గ్రేడ్ రావడం అభినందనీయమన్నారు. వినూత్న ఆవిష్కరణలను చేపట్టి విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించారని అభినందనలు తెలిపారు.

# నన్నయభారతి సేవలు విశేషమైనవి



**21.12.22 (మీడియాసెల్)**

విఖ్యాత నేత్రవైద్యులు, ఐ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, గౌతమీ నేత్రాలయం వ్యవస్థాపక చైర్మన్,అమెరికా పూర్వ అధ్యక్షులు బరాక్ ఒబామా పురస్కార గ్రహీత డా. వికె. రాజు బుధవారం విశ్వవిద్యాలయం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం మరియు నన్నయ భారతి దాతలు సమర్పించిన పుస్తక భాండాగారాన్ని సందర్శించారు.నన్నయభారతి ఏర్పాటుచేసి వేలాది అమూల్య గ్రంథాలు, తాళ పత్రాలను సేకరిస్తూ నన్నయభారతి చేస్తున్న నిరుపమాన సేవలను డాక్టర్ రాజు ప్రస్తుతించారు.ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి డా.సింహాచలం,నన్నయ భారతి కోఆర్డినేటర్ డా.వాసు వ్యాస భారతం, కవిత్రయ అనువాద భారతం,అరుదైన సేకరణ గ్రంథాలను డా. రాజు కు చూపించారు.గోదావరి జిల్లాలను ప్రతిబింబిస్తూ ఏర్పాటుచేసిన చిత్రాలు చాలా ఆనందాన్ని కలిగిస్తున్నాయని డాక్టర్ రాజు అన్నారు. ఈ గ్రంథాలయం ఏర్పాటుకు వైస్ ఛాన్సలర్ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఇస్తున్న సహాయ సహకారాలు ఎంతో స్ఫూర్తి దాయకమని తెలియజేశారు. జి.ఎస్.కె.ఎమ్ లా కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన రావు,ప్రముఖ న్యాయవాది,సుప్రీంకోర్టు అక్రిడిటెడ్ మీడియేటర్ పి. శ్రీనివాసరావు తదితరులు నన్నయభారతిని సందర్శించారు.

# కాకినాడ క్యాంపస్‌లో గణిత దినోత్సవం




ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని క్యాంపస్ లో గల గణిత విభాగం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఎం. కమల కుమారి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ స్వాతంత్ర్యానికి పూర్వం ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ అనే అత్యంత అరుదైన అవార్డుని బ్రిటిష్ వారి నుండి పొందిన మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్త అని కొనియాడారు. రామానుజన్ అంతటి స్థాయిలో ఉండడానికి ఆయనకు గల నిబద్ధత మరియు నైపుణ్యత గణితం మీద ఉన్న మక్కువ వల్ల సాధ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డా. సిహెచ్ డేవిడ్ రాజు గణిత శాస్త్ర చారిత్రక ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపదేశించారు. తరువాత గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఎం పోచయ్య, గణిత విభాగ అధ్యాపకులు పి శ్రీనివాసరావు , ఏ స్రవంతి జి.దుర్గ భవాని న్యాయనిర్ణేతలుగా వ్యవహరించినటువంటి డాక్టర్ ఈ అప్పారావు , డా. ఎం. శ్రీదేవి వివిధ కళాశాల విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సర్ సి.ఆర్.రెడ్డి కాలేజీలో గ్రాడ్యుయేషన్ డే




సర్ సి.ఆర్.రెడ్డి అటానమస్ కళాశాలలో 2019-20 , 2020-21 విద్యాసంవత్సరాల స్నాతకోత్సవం ది . 23.12.2022 న కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో స్నాతకోత్సవం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ఇది నూతన జీవితానికి ప్రారంభమని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని, ఉన్నత విద్యా ఉద్యోగ అవకాశాలను పొందాలని, పారిశ్రామిక వ్యవస్థాపకులుగా ఎదగాలని తెలియజేశారు. వ్యక్తిగత క్రమశిక్షణ ఉంటేనే విద్యార్థి తన కలలను సాకారం చేసుకోగలడని దీనికి క్యారెక్టర్, కమిట్మెంట్, కమ్యూనికేషన్ దోహదం చేస్తాయని అన్నారు. తల్లిదండ్రుల కలలను నిజం చెయ్యాలని నూతన విషయాలను కనుగొనటంలో ఆసక్తి కలిగి ఉండాలని, అవకాశాలను నైపుణ్యాలు ద్వారా అందిపుచ్చుకోవాలంటే ఒక ప్రణాళిక అవసరం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని మానవ వనరులకు రక్షణదారులుగా ఉండి భవిష్యత్తు తరాలకు వాటిని అందించాలని తెలిపారు. డిగ్రీలు పూర్తిచేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలతో పాటు స్వర్ణ , రజత పతకాలు వైస్ ఛాన్సలర్ చేతులమీదుగ అందజేశారు. స్నాతకోత్సవ సభను ప్రారంభించిన సర్ సి ఆర్ రెడ్డి విద్యాసంస్థల అధ్యక్షులు అల్లూరి ఇంద్రకుమార్ పట్టభద్రులకు అభినందనలను తెలిపి కళాశాల ప్రారంభం నుండి నేటి వరకు సృజనాత్మకత , నైపుణ్యాలు కలిగిన లక్షల మంది విద్యార్థుల భవితవ్యాలను తీర్చిదిద్దుతూ, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని రేకెత్తించే విధంగా మరియు సమాజ అవసరాలకు అనుగుణంగా నిస్వార్థంతో సేవచేస్తూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తుందని తెలియజేశారు . విద్యాసంస్థల కార్యదర్శి డా.యమ్.బి.ఎస్.వి మాట్లాడుతూ కష్టపడే తత్వం విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలుపుతుందని, ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే విద్యావ్యవస్థ బాగుండాలని, దీని కొరకు కళాశాలలో విద్యార్థుల సమగ్ర వికాసానికి అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ డా.కె.ఎస్.విష్ణుమోహన్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకున్న విద్యార్థులను అభినందించి, విద్యార్థులు కష్టించే మనస్తత్వం, నిబద్ధత ఈనాడు వారిని పట్టభద్రులుగా తీర్చిదిద్దాయని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ఎ.రామరాజు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో 75 సంవత్సరాలకు పైగా పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న కళాశాల సర్ సి ఆర్ రెడ్డి కళాశాల అని , వరసగా నాలుగు సార్లు నాక్ , బెంగుళూరు వారిచే ‘ ఎ ‘ గ్రేడ్ గుర్తింపు పొందిందని , 1987 నుండి స్వయంప్రతిపత్తి , ఐ.ఎస్.ఓ 9001 సర్టిఫికేట్ కలిగి ఉందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సర్ సి ఆర్ రెడ్డి విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్స్ డా.బి.వి. బాలకృష్ణరావు , ఏ.వి.సుబ్రహ్మణ్యం , కోశాధికారి చిట్టూరి జానకి రామయ్య , జాయింట్ సెక్రటరీలు కొడాలి వెంకట సుబ్బారావు , వల్లభనేని కృష్ణ , పి.జి కోర్సెస్ కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు , డైరెక్టర్ డా.కె.కొండయ్యరావు , సర్ సి ఆర్ ఆర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వంకినేని రఘు , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె.విశ్వేశ్వరరావు , వైస్ ప్రిన్సిపాల్స్ , అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె. ఆనందరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.



# బాస్కెట్ బాల్ పోటీలలో రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విజయం



ప్రథమస్థానం సాధించిన టీమ్



ద్వితీయ స్థానం సాధించిన టీమ్



తృతీయ స్థానం సాధించిన టీమ్

**23.12.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ పురుషుల ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగాయి. ఈ పోటీలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, స్పోర్ట్స్ బోర్డు కోఆర్డినేటర్ కె.సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విన్నర్స్ గాను ఎస్వికెపి డిగ్రీ కళాశాల రనర్స్ గాను డిఎల్ ఆర్ మామిడాడ డిగ్రీ కళాశాల తృతీయ స్థానంలో నిలిచింది. వీరికి అతిథులు రిజిస్ట్రార్ అశోక్, కోఆర్డినేటర్ సుబ్బారావు ఛాంపియన్షిప్ ట్రోఫీలను అందజేశారు. స్పోర్ట్సు బోర్డ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ బి.రామ్ గోపాల్, కోచ్ లు సుబ్రహ్మణ్యం, దేవానంద్ , మూర్తి, బాషా, బాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# నన్నయలో గణిత దినోత్సవం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు కేక్ కట్ చేసి అధ్యాపకులకు విద్యార్థులకు గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1729 నెంబర్ భావాలను గణిత శాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా చక్కని ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# డిసెంబర్ 23

## జాతీయ రైతు దినోత్సవం



రైతే రాజు అంటారు
కానీ ఎప్పటికీ రైతు రాజు కాలేకపోతున్నాడు
దున్నేవాడిది భూమికాదు
వర్షాలు సమయానికి రావడంలేదు
కరువులు పోవడంలేదు
కష్టాలు తరగవు,నష్టాలు తీరవు
అప్పులు,పేదరికం ఒకవైపు
నిరాశ,నిస్సహాయం మరొకవైపు
కన్నీళ్ళతడి ఆరడంలేదు
కానీఆశకూడా చావడంలేదు
తాను నమ్ముకున్న మట్టి
మోసం చేయదని....
శరీరాన్ని తాకట్టు పెట్టి ఆత్మని పొలంలోనే
పాతిపెట్టి..
వ్యవసాయం చేస్తూ ఆకలి బాధ తీరుస్తున్న
రైతులందరికీ
శతకోటి వందనాలు

– బి.సుశాంత్ కుమార్